విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 4, జూన్ 2025

వృద్ధుల ఇంటివద్దకే రేషన్ సరుకులు ..

విశాలాంధ్ర-శింగనమల: మండలంలోని శింగనమల, నలకంచెరువు గ్రామాలలో రేషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదని తెలియజేస్తూ వారి ఇంటి వద్దకు ఎఫ్.పి షాపు డీలర్లు,రెవెన్యూ సిబ్బంది,కూటమి నాయకులతో కలిసి రేషన్ సరుకులను అందించే కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు వికలాంగులు మంచానికి పరిమితమైన వారు నడవలేని వారు చౌక దుకాణా లకు వచ్చి సరుకులు తీసుకెళ్లాల్సిన అవసరం లేదన్నారు. చౌక దుకాణాలలో సరిపడా సరుకులు అందుబాటులో ఉన్నాయని, కార్డుదారులు ఎవరూ భయాందోళన చెందరాదని తెలిపారు. ప్రతినెలా 1వ తేదీ నుండి 5వ తేదీలోపల 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారుల ఇంటి వద్దకే వచ్చి ఎఫ్.పి షాప్ డీలర్లు కేటాయించిన సరుకులు అందజేస్తారని చెప్పారు.

పేదలకు ఇచ్చిన హామీలపై పోరుబాట : సీపీఐ

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పాళ్యం నారాయణస్వామి, సి.మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారానికి రాక ముందు పేదలకు ఇచ్చే హామీలు అద్భుతంగా వుంటాయి అధికారాన్ని చేజిక్కించుకున్న తరువాత వాటిని విస్మరించడం సరసాధారణం అవుతుందని ఎన్నికల ముందు పేదల కిచ్చిన హామీలకై పోరాటంకు సమాయత్తం కావాలని అనంతపురం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పాళ్యం నారాయణస్వామి, సి. మల్లికార్జునలు పిలుపు నిచ్చారు. మంగళవారం సిపిఐ రాప్తాడు మండలం సిపిఐ కాలనీ శాఖా మహాసభలు శాఖ కార్యదర్శి ఎం.చలపతి అధ్యక్షన జరిగాయి. నారాయణస్వామి, మల్లికార్జునలు ముఖ్యఅతులుగా హాజరై మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఈ మహాసభలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గత మూడు సంవత్సరాల నుంచి మన పోరాటాలు గుర్తుచేసుకొవడంతో పాటు రాబోయే మూడు సంవత్సరాలకు ఉద్యమాలు ఏ విధంగా చేపట్టాలని నిర్ణయిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి ఎస్.నాగరాజు రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర శాఖా కార్యదర్శులు రఫీ సంజీవులు నల్లప్ప నాయకులు నారాయణస్వామి, టోపీ షాప్ రసూల్ పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలమివ్వాలి

విశాలాంధ్ర-గుత్తి: తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం సిపిఐ పట్టణ కార్యదర్శి రాజు అధ్యక్షతన మండల కార్యదర్శి రాందాస్ అధ్యక్షతన నిరసన వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జాఫర్, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి ఇంటి స్థలాలు ఇవ్వాలని సూపర్ సిక్స్ పథకాల అమలు చేయాలని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి రమేష్ ,మండల సహాయ కార్యదర్శులు మధు,నరసింహయ్య, రైతు సంఘం అధ్యక్షులు వెంకట్రా ముదు, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్,ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నియోజకవర్గ నాయకురాలు మహమ్మద్ మండల నాయకురాలు మాబి, సీనియర్ నాయకుడు షఫీ, డేనియల్, వెంకటేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

65 ఏళ్ల పైబడిన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం : 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని కొవ్వూరు నగర్ లో ఉన్న 6వ వార్డు ప్రభుత్వ చౌక దుకాణం పరిధిలో 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీని కలెక్టర్ తనిఖీ చేశారు. ఎస్.తాజున్ బి అనే కార్డుదారురాలు ఇంటి వద్దకు వెళ్లి సరుకులను జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు. కార్డుదారురాలితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు ప్రభుత్వ చౌక దుకాణం దగ్గరకు వెళ్లారా, వీఆర్వో వచ్చి మీకు సరుకులు అందిస్తామని చెప్పారా, ఏ సమయానికి ఇంటి వద్దకు వచ్చి చెప్పారు, చౌక దుకాణం నుంచి సరుకులు తెచ్చుకోవడంలో ఇబ్బందులు ఉన్నాయా, రేషన్ బియ్యం నాణ్యత బాగుంటుందా, అన్నం వండారా, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వెళ్లి సరుకులు అందజేయాలని ఆదేశించారు. చౌక దుకాణాలలో సరిపడా సరుకులు అందు బాటులో ఉన్నాయని, కార్డుదారులు ఎవరు భయాందోళన చెందరాదని, ఈ విషయం కార్డుదారులకు తెలియజేయాలన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపల 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎఫ్.పి షాప్ డీలర్లు కేటాయించిన సరుకులు అందజేయాలన్నారు. రేషన్ సరుకులు పంపిణీ సక్రమంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, సిఎస్డిటి రామకృష్ణ, చౌక దుకాణం డీలర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-తాడిపత్రి: అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తాసిల్దార్ రజక్ వలి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన వారు మాట్లాడుతూ కడప రోడ్డులోని గన్నేవారిపల్లి కాలనీ, దుర్గమ్మ గుడి వద్ద ఒక ఇంటిలో ఆళ్లగడ్డకి చెందిన చక్రపాణి ఒక రూమ్ బాడుగకు తీసుకోని నజీర్ అనే వ్యక్తిని అక్కడ వుంచి, గంగాధర్ వేణుగోపాల్ ద్వారా పిడిఎస్ రైస్‌ని ప్రజల వద్ద నుంచి సేకరించిన 200 ప్లాస్టిక్ బ్యాగ్‌ల బియ్యాన్ని తాసిల్దార్ రజాక్ వలి సిఎస్డిటి మారుతీ ప్రసాద్ రెడ్డితో కలసి దాడిచేసి సీజ్ చేశామన్నారు. గుంతకల్ స్టాక్ పాయింట్‌కు తరలించి సిఎస్డిటి మారుతి ప్రసాద్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై మేము కేసు నమోదు చేశారు.

కణేకల్ ఎంపీడీఓగా విజయసింహారెడ్డి

విశాలాంధ్ర-కణేకల్లు : మండలానికి నూతన ఎంపీడీఓగా విజయసింహారెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను బీజేపీ కణేకల్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. పూలహారం వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, మండల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం లో పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు.

గాయపడిన వైకాపా కార్యకర్తను పరామర్శించిన నాయకులు

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని బోయరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా మండల జాయింట్ సెక్రెటరీ మారుతి కుమార్ టీడీపీ, వైకాపా కార్యకర్తల ఘర్షణలో గాయపడి అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మారుతి కుమార్ ను మంగళవారం యాడికి వైకాపా మండల కన్వీనర్, తూట్రాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సంజీవ రాయుడు, రాయల చెరువు వైకాపా సమన్వయ కర్త తలారి నాగేష్, చందన సీనియర్ వైకాపా నాయకుడు వెంకటరామిరెడ్డి పరామర్శించారు. అధైర్యపడొద్దు అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు.

శింగనమల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌గా కవిత

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన ప్రిన్సిపల్‌గా జి.కవిత బాధ్యతలు స్వీకరించారు, అనంతపురంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీపై శింగనమల ప్రభుత్వ జూ.కళాశాలకు వచ్చినట్లు తెలిపారు, అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి ధ్యేయంగా విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువులలో కూడా ముందుండే ఈ విధంగా తీర్చిదిద్దుతామన్నారు.

పంచాయతీను అభివృద్ధి పథంలో నడిపించాలి..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: గ్రామపంచాయతీలను చెత్తను సేకరించి సంపద తయారీతో పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలని అనంతపురం డిపిఓ నాగరాజు నాయుడు అన్నారు. మంగళవారం శ్రీధరఘట్ట, ఉంతకల్లు, దర్గా హొన్నూరు తదితర గ్రామాలలో సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచి చెత్తను సేకరించి సంపద తయారు చేయాలని ఎరువును విక్రయించి పంచాయతీల ఆదాయం పెంచాలన్నారు. గ్రామాల్లో పర్యటించి గ్రీన్ అంబాసిడర్లు చెత్త సేకరణ వస్తున్నారా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దాస్, సర్పంచ్ ముక్కన్నా, శకుంతలమ్మ, పాల్గొన్నారు.

వృద్ధులకు రేషన్ ఇంటి వద్దకే..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న వృద్ధులు, వికలాంగులకు ఈనెల 5 లోగా బియ్యం ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని తహసీల్దార్ మునివేలు తెలిపారు. మంగళవారం బొమ్మనహాళ్‌లో రేషన్ షాప్ నుండి బియ్యం ఇంటింటికి తీసుకెళ్లి బియ్యం పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులను రేషన్ కోసం దుకాణాలకు రప్పించుకోవద్దని, ఈనెల 15 వరకు సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. స్టోర్ డీలర్ తిప్పేస్వామి రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ కిట్ల పంపిణీ..

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్దవడుగూరు మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనసేన పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. జన సేన పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలు ఎంతో కష్టపడి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, కష్టపడినవి ఒక్క కార్యకర్త అసంతృప్తితో ఉండవద్దని ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తింపు ఇస్తుందని తెలియజేశారు. భవిష్యత్తు కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జనసేనపార్టీ క్రియాశీల సభ్యత్వ కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూద్ వలి, కిరణ్ కుమార్, దాదా వలి, రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు అరికట్టండి

విశాలాంధ్ర-రాయదుర్గం : రాయదుర్గం కణేకల్ రోడ్డులోని సర్వే నంబర్ 207లో మార్కెట్ యార్డ్ పక్కన అరబిక్ కాలేజ్ రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలం దాదాపుగా చాలా స్థలం కబ్జా చేసిన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. స్థలం కబ్జా చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే స్వాధీనం పరుచుకోవాలి. ఈ విషయంపై చాలాసార్లు గత ప్రభుత్వంలో ఎమ్మార్వో చాలాసార్లు ఈ విషయం దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. ప్రస్తుత ఎమ్మార్వో వినతిపత్రం ఇచ్చిన చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. రాయదుర్గం పట్టణం చుట్టూ కూడా చాలా స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి బీటిపి లేఔట్‌లో మల్లాపురం లే అవుట్ గౌడ లేఔట్‌లో ఎంసీఏ కాలనీలో ఇలా అనేక అన్ని చోట్ల కబ్జాకు గురవుతున్నాయని తెలియజేశారు. అధికారులు ఆ స్థలాలను అక్రమణలకు గురి కాకుండా కాపాడి ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే సమస్య పరిష్కారం కొరకు సిపిఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతాం, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సిపిఐ పట్టణ కార్యదర్శి, ఎం.రవీంద్రనాథ్, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి, ఎం.తిప్పేస్వామి, అధ్యక్షులు నరసిం హులు, ఆంజనేయులు, తేజ, మంజు, బాలు, వీరేంద్ర పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం కాదు.. పశ్చాత్తాప దినంగా జరుపుకోండి

విశాలాంధ్ర-గుత్తి: వైసీపీ చేపట్టనున్న వెన్నుపోటు దినం హాస్యాస్పదమని టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎం.కె చౌదరి ఎద్దేవా చేశారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, టీడీపీ నాయకులు లాయర్ సోము, ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీనా, జక్కలచెరువు ప్రతాప్, పట్టణ ఉపాధ్యక్షుడు కొనకొండ్ల సూరి, టీడీపీ రాష్ట్ర నాయకుడు దిల్కాశీనా మాట్లాడుతూ.. జూన్ 4న వైసీపీ నేతలు వెన్నుపోటు దినం కాకుండా పశ్చాత్తాప దినంగా జరుపుకోవాలని వారు డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వ పాలన చూసి వైసిపి నేతలు ఓర్వలేక అలవాటు ప్రకారం అసత్య ప్రచారమే జగన్ పనిగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే వ్యవస్థలన్నీ గాడిన పెట్టారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.3000 పింఛన్ ను రూ.4000 పెంచిన ఘనత మన ఏపీ సీఎం చంద్రబాబుకు దక్కుతుం దన్నారు. ఇప్పటికే ఏడాదికి మూడు సిలిండర్లను పథకాన్ని ప్రారంభించామన్నారు. జూన్ 12న తల్లికి వందనం, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తా మన్నారు. పేద ప్రజల పొట్ట నింపడానికి అన్న క్యాంటీన్ ప్రారంభించమన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఎండిన గుత్తి చెరువుకు నీటిని తీసుకొచ్చి పట్టణంలో తాగునీటి ఎదుటి లేకుండా చేశామన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడా నికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఇప్పుడైనా ఈ విషయం తెలుసుకొని ప్రజల్లో మంచిగా మెలగాలని హెచ్చరించారు. కార్యక్రమంలో గుత్తి పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి,టీడీపీ సీనియర్ రాష్ట్ర నాయకులు దిల్కా శీనా, లాయర్ సోము, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు చికెన్ శీనా, జక్కలచెరువు ప్రతాప్,పట్టణ ఉపాధ్యక్షులు కొనకొండ్ల సూరి, శ్రీపురం సర్పంచ్ లింగమయ్య, మదిలేటి, హెచ్ఎం రసూల్, నిజాం పాల్గొన్నారు

జేఎన్టీయూ అధ్యాపకుల నియామకులకు కసరత్తు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ఉన్నత విద్య మండలి విశ్వవిద్యాలయంలో ఖాళీలు వివరాలు, రిజర్వేషన్ రోస్టర్ విధానాలు, నిబంధనలు పాటిస్తూ చేపట్టవలసిన మార్గదర్శకా లను కీలక సమాచారాన్ని సేకరించారు. మంగళవారం విజయ వాడలో ఉన్నత విద్యా మండలి అధ్యాపక నియామక పై వీసీ ఆచార్య హెచ్.సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య సమీక్షించారు. గత ప్రభుత్వం అధ్యాపక పోస్టుల భర్తీ నియామకం పై కోర్టు పరిధిలో ఉన్న అంశాలు, నియామక ప్రక్రియకు ఎదురవుతున్న అడ్డంకులు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం విశ్వవిద్యాల యంలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల భర్తీకి.. ప్రభుత్వం సన్నద్ధత అవుతండడం పట్ల.. నిరుద్యోగ అభ్యర్థులు వర్షం వ్యక్తం చేస్తూ ఉన్నారు. నియామక ప్రక్రియ ఎటువంటి అడ్డంకులకు చోటు చేసుకోకుండా పటిష్టమైన మార్గదర్శకాలను, నియామక ప్రక్రియ చేపట్టనున్నది.

తూతూ మంత్రంగా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశం

విశాలాంధ్ర-గుంతకల్లు: గుంతకల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మూడో సమావేశం తూతూ మంత్రంగా నిర్వహించారు. గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మానిటరింగ్ కమిటీ సభ్యులు జెవివి హరిప్రసాద్, సాకే గోవిందు, మల్లికార్జున హాజరైనారు. ముందుగా గిరిజన బిడ్డ పాకిస్తాన్ చేతిలో అశువుల బాసిన మురళికి రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో 70 ఆర్టికల్ తీసుకొచ్చారని, ఎస్సీ ఎస్టీలు సమానత్వంగా ఉండాలని, కానీ దళితుల మీద దాడులు జరుగుతున్నాయని అన్నారు. తిరుపతిలో స్టూడెంట్ పై మూత్రం పోసి వివక్ష రహితంగా కొట్టడం జరిగిందినీ అన్నారు. ఎస్సీ ఎస్టీలు ఫిర్యాదులు చేస్తే వాటిని వెంటనే ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ చేసి కేసు నమోదు చేయాలని ఆయన అన్నారు. అలాగే ప్రతి నెల లాస్ట్ 30వ తేదీన పట్టణంలో గాని పల్లెల్లో గాని మీటింగ్ పెట్టి ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న అరాచకాలు చర్చించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ మీటింగ్‌లపై గుంతకల్ డివిజన్లో 8 మండలాలు పోలీస్ అధికారులు హాజరు కావాల్సి ఉండగా కేవలం గుంతకల్ పోలీసులు మాత్రమే హాజరయ్యారు. వీరికి ఎస్సీ ఎస్టీ మీటింగ్ లపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందిని అన్నారు.మీటింగ్లో పైనే ఇలా ఉంటే ఎస్సీ ఎస్టీ కేసులు పైన ఎంత నిర్లక్ష్యంగా పోలీసులు వ్యవహరిస్తు న్నారో అర్థమవుతుందని అన్నారు. అలాగే పెద్దవడుగూరు, వజ్రకరూరు , అధికారులపై చర్య తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ విజయలక్ష్మి, గుంతకల్ ఎమ్మార్వో రమాదేవి,ఉరవకొండ ఎమ్మార్వో, పామిడి ఎమ్మార్వో, ఎంపీడీవో, గుత్తి ఎమ్మార్వో, యాడికి ఎమ్మార్వో, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీ సమస్యలు తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం



విశాలాంధ్ర-నార్పల: మండలంలోని కేశేపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఉపాధి కూలీలందరూ 7 వారాలు బిల్లులు పెండింగ్ ఉన్నాయి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. నార్పల మండలంలో వ్యవసాయ కార్మిక కూలీలు రెక్కాడితే డొక్కాడని కూలీలు మా జాబ్ కార్డు పై భార్యాభర్తల పై 100 రోజులు పూర్తి చేసుకున్న అటువంటి వాళ్ళందరికీ మరో ఒక అదనపుగా 100 రోజులు పని దినాలు కల్పించాలని, అడుగుతున్నారు. నార్పల మండలం, ఒక కరువు మండలముగా ప్రకటించడం అందరికీ తెలిసిందే ఏ రైతు పనికి పిల్చని పరిస్థితిలో దిక్కు దోచని కూలీలు అల్లాడి పోతున్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని నాయకులు కోరారు.

మౌలిక వసతులతో కూడిన ధోబిఘాట్లు ఏర్పాటు చేయాలి

రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య కలెక్టరుకు వినతి

విశాలాంధ్ర-అనంతపురం: మౌలిక వసతులతో కూడిన ధోబిఘాట్లను ఏర్పాటు చేయాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్‌కు మంగళవారం కలెక్టరేట్లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సి.లింగమయ్య రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ మాట్లాడుతూ రజకులమైన మేము మైల బట్టలు ఉతకడానికి సరైన నీటి సౌకర్యం లేక, దోభి ఘాట్లు లేక, మాకు ఉపాధి లేక మా కుటుంబాలను, పోషించుకోలేక మా పిల్లలను, చదివించుకో లేక ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి దుర్భర జీవితాలు, అనుభవిస్తున్నామన్నారు. దయచేసి మాకు జిల్లా పంచాయతీ రాజ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఫండ్ జనరల్ ఫండ్ ద్వారా మాకు. బుక్క రాయసముద్రం మండలం. చాకలి ఐలమ్మ కాలనీ, గార్లదిన్నె మండలం కల్లూరు, 3.పామిడి గ్రామం, యాడికి గ్రామంలో ,యాడికి మండలం కుప్పాల గ్రామంలో సింగనమల్ల సోధనపల్లి గ్రామంలో 7.పెద్దవడుగూరు లో ఏర్పాటు చేసి మాకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యపై గాంధీకి వినతి..

6వ రోజుకు చేరిన ధర్నా

విశాలాంధ్ర - అనంతపురంరూరల్: మన జిల్లా వ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ధర్నా కార్యక్రమం చేపట్టారు. మంగళవారం రోజుకి ధర్నా కార్యక్రమం ఆరో రోజుకు చేరింది. ఆరో రోజులో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతులపై గౌరవ హైకోర్టులో వేసిన కేసు పరిష్కారం కావడంతో 2023 జనవరి 26 నుండి ఏప్రిల్ 30 వరకు 3 నెలలపైగా రూ.2500 గౌరవ వేతనంతో తాత్కాలిక పద్ధతిలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ టీచర్స్ గా పనిచేశామన్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కు ఇంగ్లీష్ టీచర్స్ పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై అనంతపురం డిఈఓని కలవగా కేవలం 19 ఖాళీలు మాత్రమే ఉన్నాయని చెప్పడంపై ఆందోళన చెందిన ఉపాధ్యాయులు 2023లో తాత్కాలిక పద్ధతిలో ఇచ్చిన 230 స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతుల ఖాళీలను తేల్చాలన్నారు. డీఎస్సీకి 30% కోటాకు గాను103 పోస్టులు కేటాయించి పదోన్నతులకు 70 శాతం కోటా కింద ఇవ్వాల్సిన పదోన్నతులు కేవలం 19 మాత్రమే ఇస్తామనడం తీవ్రమైన అన్యాయమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు జి సూర్యుడు, కోనంకి చంద్రశేఖర్,జయపాల్ నాయుడు, నరసింహులు యుటిఎఫ్ జిల్లా నాయకులు లింగమయ్య, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఫీ ఉద్దీన్, అంజి నాయక్, ఆప్టా జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి, పీరు నాయక్, వన్నా రెడ్డి, సి.సూర్యనారాయణ, ఓబిరెడ్డి, ఆదినారాయణ, బి.సూర్యనారా యణ, నరసింహారెడ్డి, మురళి, భాస్కర్, మధుసూదన్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమం లో ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, యుటిఎఫ్ జిల్లా నాయకులు గోవింద రాజులు, ఏపీటీఎఫ్ 1938 నాయకులు శ్రీనివాసులు రెడ్డి, సత్యప్రసాద్, ఏపిపిటిఏ జిల్లా ఆర్థిక కార్యదర్శి శంకరమూర్తి, సురేష్, పీజీ లక్ష్మీనారాయణ, ఆదిశేషయ్య, నాగరాజు మధు, ఆరుదప్పా, రమేష్, బి.శేషగిరి, శ్రీరాములు, ధనలక్ష్మి, ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-కణేకల్లు : రాష్ట్రంలో నేటినుంచి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం కనేకల్ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ అధ్యక్షుడు శశికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా విద్యార్థులకు తాగునీటి సదుపాయం గదులలో లైట్లు ఫ్యాన్లు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. విద్యార్థులకు ట్రంకు పెట్టెలు పుస్తకాలు బట్టలు, సకాలంలో అందించాలని గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని కోరారు. జిల్లావ్యాప్తంగా హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికై పెద్దఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై రైతు కూలీలు మహిళా సభ్యులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నార్పల : మండల పరిధిలోని గూగుడు గ్రామంలో గ్రామ వికాస్ సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక సహకారంతో మండలంలోని రైతులు, రైతు కూలీలు, మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు ఇందులో పొదుపుల ఆవశ్యకత బ్యాంకులో వివిధ ఖాతాల నిర్వహణ బ్యాంకింగ్ ఆన్లైన్ సర్వీసులు ప్రభుత్వ పథకాలు జీవిత బీమా వివిధ రకాల పాలసీలు బ్యాంకుల నుండి పొందే పలు రకాల ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి హరినాథ్ రెడ్డి, గ్రామ వికాస్ సంస్థ అధ్యక్షులు హనుమంతరెడ్డి రిసోర్స్ పర్సన్ రామలింగప్ప, రామకృష్ణ, గ్రామవికాస్ సిబ్బంది లక్ష్మీదేవి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కెసిఎల్- 2 మ్యాచ్‌లో ఆర్డీటీ జట్టు విజయం...

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని కనేకల్ క్రాసింగ్ దగ్గర స్వర్గీయ నందమూరి తారకరామారావు" జ్ఞాపకార్థంగా కాలవ ఫౌండేషన్"ద్వారా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ ఎఫ్ సి ఎ ఆర్డిటి మ్యాచ్ లో కణేకల్ ఎఫ్ సిసి టీం పై కణేకల్ ఆర్డిటి ఘన విజయం సాధించింది. ఇందులో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ మరియు ఎమ్మెల్యే అల్లుడు అనిల్ విన్నర్స్ టీంకు ట్రోఫీతో పాటు 30 వేల రూపాయలు రన్నర్స్ టీంకు 15000 రూపాయలు ట్రోఫీని, బెస్ట్ బ్యాట్స్‌మెన్ బెస్ట్ ఫిల్డర్‌ని అందజేశారు.

పత్తి చంద్రశేఖర్ నీవెక్కడ..?

జనసేన పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఆచూకీ కోసం కార్యకర్తల ఎదురుచూపు

కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న పనులు జరగక జనసైనికుల బేజారు

విశాలాంధ్ర-బుక్కపట్నం: గత అసెంబ్లీ ఎన్నికల్లో కోట అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన పుట్టపర్తి నియోజకవర్గం లోని జనసైనికులు నడిపించే నాయకుడు లేక అల్లాడుతున్నారు. పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జిగా పత్తి చంద్రశేఖర్ ను పార్టీ నియమించింది. ఎన్నికల ప్రచార సమయంలో మాత్రమే హడావుడి చేసి ఆ తర్వాత ఇంచార్జ్ కనిపించకుండా పోయారని జన సైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారంలో ఉన్న జన సైనికులకు పనులు జరగక బేజారు పడుతున్నారు. స్టోర్ డీలర్ షిప్ లు, వెలుగు ఆనిమేటర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర పోస్టులు మొత్తం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులకు కట్టబెట్టారు. కనీసం నియోజకవర్గంలోనే ఒక జన సైనికుడు స్టోర్ డీలర్స్ ఇవ్వకపోవడం ఉదాహరణమని జనసైనికులు వాపోతున్నారు. కనీసం సంక్షేమ పథకాల సమాచారం కూడా తమకు తెలియడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న పార్టీ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ అనంతపురానికే పరిమితం కావడం బాధాకరమన్నారు. ఇదేవిధంగా కార్యకర్తల బాగోగులు పట్టించుకోకపోతే భవిష్యత్తులో పార్టీ జెండా మోసే కార్యకర్త అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా జనసేన పార్టీ అధిష్టానం స్పందించి పుట్టపర్తి నియోజకవర్గంలోని జనసైనికులు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ప్రతి అడుగూ ధర్మవరం అభివృద్ధి వైపు

- ధర్మవరం ప్రజలే గమ్యం
- మంత్రిగా పదవీ బాధ్యతలలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పాదయాత్ర చేపట్టనున్న సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం శాసనసభ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించి గడిచిన ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం పట్టణ ప్రజల మధ్యకు మరోసారి నడక మార్గంలో వస్తున్నారని నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన ప్రారంభం కావలసిన పాదయాత్ర, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమం అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మంత్రి పాల్గొననున్న నేపథ్యంలో, పాదయాత్రను జూన్ 21వ తేదీ పైన వాయిదా వేశారని తెలిపారు. యోగా కార్యక్రమం ముగిసిన వెంటనే పాదయాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. ఈ పాదయాత్రలో భాగంగా మంత్రి ధర్మవరం పట్టణంలోని ప్రతి వీధిని సందర్శిస్తూ, ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకుంటారని తెలిపారు. గత ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ స్వీకరించి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు దారి తీసేలా చర్చలు జరగనున్నాయని తెలిపారు. ఈ పాదయాత్ర ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే వేదికగా మారనుంది అని తెలిపారు. ప్రజల సమస్యలు వినడం, పరిష్కార మార్గాలను సమీక్షించడం, అభివృద్ధి అజెండాను ముందుకు తీసుకెళ్లడం వంటి ముఖ్య ఉద్దేశ్యాలతో ఈ పాదయాత్ర నిర్వహించనున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గోవధ నిషేధ చట్టం అమలు చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం : జిల్లాలో గోవధను అడ్డుకొని, గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ చౌదరి జిల్లా కార్యదర్శి నరేంద్ర కుమార్ జిల్లా గోరక్ష ప్రముఖ నరసింహారెడ్డి ఎస్పీ రత్నాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గోవధలు అధికమయ్యాయని, గోవా నిషేధ చట్టం తూతూ మంత్రంగా నడుస్తోందని, దీనివల్ల పశువులు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. అదేవిధంగా బక్రీద్ సందర్భంగా గోవధలను అడ్డుకోవాలని, గోవా నిషేధ చట్టమును అమలు చేసే విధంగా చర్యలు గైకొనాలని వారు తెలిపారు. ఇప్పటికే పలు మండలాలలో ఆవులు, ఎద్దులు, చిన్న పెద్ద అని తేడా లేకుండా వాటిని చంపి మాంసరూపమైన ఇతరులకు అమ్మడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా గోవులను సంరక్షించే దిశగా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంగముని, కోశాధికారి ప్రకాష్‌రావు, విభాగ బజరంగ్దళ్ సంయోజక్ నవీన్‌కుమార్, మురళీమోహన్‌రెడ్డి, పుట్టపర్తి ప్రకండ అధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి ఆక్కులరెడ్డి పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని పుట్టపర్తి రోడ్ శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 2వ తేదీ సాయంత్రం గణపతి పూజతో ప్రారంభమై, మంగళవారం గంగపూజ యాగశాల ప్రవేశము గణపతి పూజ మహాసంకల్పము నాంది పూజ రక్షాబంధన, మండల పూజ, కలశ స్థాపన, సమస్త దేవతల ఆవాహన, గణపతి హోమంను అర్చకులు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తిరిగి సాయంత్రం దీక్ష హోమం జలాది హోమం అంకురార్పణ వాస్తు హోమం తదితర కార్యక్రమాలు రాత్రి వరకు కొనసాగాయి. దేవాలయమును విద్యుత్ దీప అలంకరణలతోనూ, మామిడాకులు అరటి తోరణాలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వారు వీరనారాయణ, రామలింగయ్య ,సూర్య ప్రకాష్ ,రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ వేడుకలు ఐదవ తేదీ వరకు ప్రధాన పురోహితులు వేదమూర్తి బ్రహ్మశ్రీ పంచాంగం నాగ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్లు కూడా వేడుకలో పాల్గొంటారని తెలిపారు. షిరిడి సాయినాథ స్వామి విగ్రహ స్థిర ప్రతిష్టాపన జరిగి 25 సంవత్సరములు జరిగిన శుభ సందర్భంగా మహాకుంభాభిషేక మహోత్సవాలు కూడా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఈ మూడు రోజుల్లో గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, త్రిపుర సుందరీ దేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ స్థిర ప్రతిష్టాపణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

చక్కటి విద్యనందిస్తేనే ప్రభుత్వ కళాశాలకు హాజరు పెంపు

జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి సయ్యద్ మౌలా

విశాలాంధ్ర-ధర్మవరం: చక్కటి విద్యను విద్యార్థులకు అందించినప్పుడే ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి సయ్యద్ మౌలా తెలిపారు.ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కళాశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఇంతవరకు కళాశాలలో అడ్మిషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్ విషయంలో నిర్లక్ష్యం ఉండరాదని, ఏ విద్యార్థి నైనా తప్పనిసరిగా కళాశాలలో ప్రవేశం చేసుకోవాలని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం బోధించేందుకు అధ్యాపకుల కొరత లేదని, గత సంవత్సరము కన్నా, మరలా వచ్చే సంవత్సరంలో ఉత్తీర్ణతా శాతమును పెంచుతూ, విద్యార్థుల చదువు అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందించే సంక్షేమ పథకాలను తల్లిదండ్రులకు అడ్మిషన్ విషయంలో గుర్తుచేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు పూర్తి దశలో కల్పిస్తుందని తెలిపారు. ప్రారంభ రోజు నుంచే సిలబస్లను బోధించాలని అనుకున్న సమయం లోనే సిలబస్ పూర్తి చేయాల్సిన బాధ్యత అధ్యాపకులు దేనిని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ఇప్పటికే జిల్లాలో తక్కువ ఉత్తీర్ణ శాతం వచ్చిన కళాశాలలపై చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. కళాశాలకు మొట్టమొదటిసారిగా వచ్చిన సయ్యద్ మౌలాను అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వలితా వాణి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

ప్రతి ఒక్కరూ యోగను సద్వినియోగం చేసుకోవాలి

యోగాంధ్ర కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి

విశాలాంధ్ర-గోరంట్ల: యోగాతోనే ఆరోగ్యం లభిస్తుందని, అని ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా మార్చుకోవాలని టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి తెలిపారు, మండల పరిషత్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ టి ఏస్ చేతన్ ఆదేశాల మేరకు...మండల ఎంపిడిఓ నరేంద్ర కుమార్ఆధ్వర్యంలో మండల స్థాయి యోగాంధ్ర సమావేశంనిర్వహించి,యోగాసనాలు చేశారు, అలాగే మండల స్థాయిలో భాగంగా యోగాసనాలు పోటీలను నిర్వహించి,గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో పాల్గొనే అవకాశం ఉందని,జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగుతుందన్నారు, ప్రతి ఒక్కరూ యోగ ను సద్వినియోగంచేసుకోవాలని ఎంపీడీఓ నరేంద్ర కుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి,నిడిమామిడి,చంద్ర,శ్రీనివాసులు, గంగంపల్లి శుబ హాన్,రమణ, బీజేపీ మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ,బొట్టు శ్రీనివాసులు,జనసేన సురేష్, సంతోష్ కుమార్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగరాణి,పంచాయితీ సిబ్బంది,సచివాలయ ఉద్యోగులు,సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సేవకు పనికిరాడు జగన్

ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్

విశాలాంధ్ర, తాడిమర్రి : ప్రజా సేవకు జగన్‌మోహన్ రెడ్డి పనికిరాడని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని జగన్‌కు అసహనం పెరిగిపోతోందని, ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి రౌడీ షీటర్లు, చైన్ స్నాచర్లు, బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి వ్యాపారులకు మద్దతు ఇవ్వడం ఏమిటని ప్రశ్నిరంచారు. సభ్య సమాజం ఏమను కుంటుందనే కనీస ఆలోచన జగన్‌కు లేదు. సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నాడని ప్రశ్నించాడు. గంజాయి, డ్రగ్ వ్యాపారులు, బ్లేడ్ బ్యాచ్‌లకు గౌరవ అధ్యక్షుడిగా జగన్‌ను నియమిస్తే సరిపోతుందని ఎద్దేవా చేశాడు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగిందని.. జగన్ సహచరులు, అనుచరులు, బంధువులు, మిత్రులు రాష్ట్రాన్ని దోచేశారని ధ్వజమెత్తారు. కొందరు జైళ్లకు వెళ్తున్నారు. ఈ నేరాలకు సంబంధించిన ఆధారాలు అన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయి... తన పాలనలో జరిగిన నేరాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ చౌకబారు ఎత్తుగడలు వేస్తున్నాడని ఆరోపించారు.. పోలీసులపై హత్యాయత్నం చేస్తే వారిని సమర్థించాడు. తెనాలిలో పోలీసులు వల్ల పెద్ద నేరం జరిగినట్లు మాట్లాడి, రౌడీలను పొగడడం జగన్‌కు సంస్కారం లేని తనాన్ని చూపిస్తుందని పేర్కొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం

ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: యోగా వలన మానసిక ప్రశాంత తోపాటు చక్కటి ఆరోగ్యం లభిస్తుందని ఆర్ డి ఓ మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో యోగా శిక్షణ తరగతులకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం యోగ అభ్యసనలు శిక్షకులతోపాటు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగాతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రాణాయామం ధ్యానం చేయడం వలన ప్రయాణాల్లో వచ్చే మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలందరూ కూడా యోగాను అలవాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో శారీరక మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అలాంటి వాటికి యోగా ఒక్కటే పరిష్కారం అవుతుందని తెలిపారు. యోగా అనేది ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ప్రముఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈనెల 10వ తేదీన ధర్మవరంలో నిర్వహించే యోగాంధ్ర -2025 కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని, ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీలోకి భారీ చేరికలు

సమావేశంలో మాట్లాడుతున్న హరీష్ బాబు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 17వ వార్డు చెందిన చెన్నారెడ్డి వారి మిత్రబృందం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు వీరికి పార్టీ కండువాలు కప్పి, వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ -2024 జూన్ 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ ప్రజల చరిత్రలో మరిచిపోలేని రోజు అని తెలిపారు.. ఇది రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డి శాసనాన్ని తిరస్కరించిన, ప్రజా ఆగ్రహం తాళాలను తెంపిన, ఒక నిజాయితీగల నాయకుడైన సత్యకుమార్ యాదవ్ విజయాన్ని అందించిన ప్రత్యేకమైన రోజు, అని పేర్కొన్నారు. మత, కుల, వర్గాలు అన్నీ మరిచి ప్రతి ఒక్కరిని మోసగించిన వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడారు అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, యువత, మహిళలు ఎవ్వరూ మినహాలేదు, అని ఆయన విమర్శించారు. బీజేపీ గెలుపు అభివృద్ధికి నాంది ధర్మవరం ప్రజలు అత్యంత విశ్వాసంతో ఓటేసి, సత్యకుమార్ యాదవ్ శాసనసభకు పంపడమే కాదు, ఆయనకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించబడేలా చేశారు అని తెలిపారు. ధర్మవరం అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్ రూ.35ల కోట్లతో ధర్మవరం హ్యాండ్లూమ్ క్లస్టర్, 10 పడకల డయాలసిస్ సెంటర్ స్థాపన, రూ.23 లక్షలతో ఏరియా ఆసుపత్రి రోడ్ల నిర్మాణం,

100 పడకల ఆసుపత్రిని 150 పడకలకు విస్తరణ, రామ్ నగర్, మాత్మ గాంధీనగర్‌లో హెర్బల్ పార్కులు కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ మద్దతుతో ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి 2019-24 మధ్య ఏ అభివృద్ధి పనీ చేయలేదని మండిపడ్డారు.

అలాగే హరీష్ బాబు జూన్ 4న ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం వద్ద విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి, ముగ్గులు వేసి, పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, ఎస్టి మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ నాయక్, మైనార్టీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచపు నారప్ప, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, చిగిచెర్ల ఆదినారాయణ, మహిళా నాయకురాలు రాధమ్మ, మహాలక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు.

అరుణాచలం గిరి ప్రదర్శనకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం ఆర్టీసీ బస్ స్టేషన్ నుండి ఈనెల 11వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదర్శన, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ఉదయం 6 గంటలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ వి.సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రానుపోలు చార్జీలు రూ.1400లు మాత్రమేనని తెలిపారు. దర్శనానికి వెళ్లాల్సిన భక్తులు ఆన్‌లైన్‌లో కానీ ,బస్టాండ్‌లో రిజర్వేషన్ కౌంటర్లో గానీ సీట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం కలదని తెలిపారు. “భగవంతుని సేవలో భక్తులు ఉంటారని, భక్తుల సేవలో ఏపీఎస్ఆర్టీసీ" ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 6303151302కు గానీ 9959225859 గాని సంప్రదించ వచ్చునని తెలిపారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

విశాలాంధ్ర-హిందూపురం : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం మొరంపల్లి గ్రామ జన సైనికుడు శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతి చెందిన శ్రీనివాసులు కుటుంబానికి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎం ఎల్ సి. నాగబాబు ఐదు లక్షలు ప్రమాద భీమా చెక్ ను, మంగళగిరి పార్టీ కార్యాలయంలో అందచేశారు. వారి కుటుంబానికి ఏ సమస్య వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆహుడా చైర్మెన్, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు టిసి. వరుణ్, హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్, చిలమత్తూరు మండల అధ్యక్షుడు చిన్నా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టండి..

విశాలాంధ్ర- ఓడిసి రూరల్: ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని శాస్త్రవేత్తలు రైతులను కోరారు, తంగేడుకుంట, అల్లాపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల నందు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు మంజునాథ్, మాధవి, నజరుద్దీన్, ఏడీఏ సనవుల్లా మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ మహమ్మద్,ఉద్యాన అధికారి లావణ్య రైతు సేవ కేంద్రం సిబ్బంది నరేంద్ర, బాబ్జాన్ రైతులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వ్యవసాయం లో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం ఎక్కువగా ఎలా సాధించాలి అని రైతులకు సూచనలు అందజేశారు. ఈ సీజన్‌లో వేరుశనగ పంటకు ప్రత్యామ్నయంగా కంది మరియు ఆముదం పంటలు వేసుకోవాలని ఆముదంలో ఐసి హెచ్-5 వర్షాధారం ద్వారా ఎకరాకు 5 నుండి 6 క్వింటాల్ దిగుబడులు ఇస్తుంది అని తెలియజేశారు.అలాగే పండ్ల తోటలో పచ్చిరొట్ట ఎరువులు వేయడం వలన మొక్కలకు మంచి పోషకాలు అందుతాయని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంలో ఘన జీవామృతం తయారీ గురించి తెలియజేశారు. వేరు శనగలో అధిక దిగుబడులు ఎలా పొందాలని రైతులకు సూచనలు అందజేశారు. వ్యవసాయ శాఖ ఉద్యాన,పాడి పరిశ్రమల శాఖలో పథకాలు, పశువులకు వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన వైద్య మెళుకువలు రైతులకు తెలియజేశారు.

IN THE COURT OF Additional JUNIOR CIVIL JUDGE, DHARMAVARAM

O.S.. NO. 62/23

Between:

M/s Lakshmi Narasimha Enterprises
Rep by its Managing partner
R.Harshavardhan ...... Planitiff

V/S

1. Alakunta Tikkaiah
2. Chelimi Paramesh ..... Defendants

SUMMONS

To
D1 Alakunta Tikkaiah, S/o A. Pothalaiah,
D.No. 175, Street No. 251, Tapovanam,
Anantapur (Dt.)

పై దావాలోని వాది, ప్రతివాదియైన (మొదటి) నీ మీద పైకోర్టు నందు దావా వేసివున్నారు. పై కోర్టువారు పైదావాను తేది 20-06-2025న వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు మీరు ప్రత్యక్షంగా కాని, వకీలు ద్వారా కాని పై తేదిన ఉదయం గం॥ 10-30లకు కోర్టు నందు హాజరు కావలెను. లేని యెడల పై కోర్టు వారు మీ పరోక్షంగా దావాను తీర్మానం చేసెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది ; - 20-06-2025

ఇట్లు
డి.విజయరాఘవేంద్ర, బి.ఏ.ఎల్.ఎల్.బి.,
జె.సుమలత, బి.ఏ.ఎల్.ఎల్.బి.,
భార్గవి దుద్యాల యం.ఏ.యం.ఎల్.
న్యాయవాదులు - ధర్మవరం

సబ్సిడీ వేరుశనగ విత్తనం కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

విశాలాంధ్ర-బుక్కపట్నం : వేరుశనగ సాగుచేయి రైతులు సబ్సిడీ విత్తనం కోసం రైతు భరోసా కేంద్రాల నందు నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి సతీష్ బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలానికి ఖరీఫ్ సీజన్ కింద 968 క్వింటాళ్ల కే6 వేరుశనగ విత్తన కాయలను ప్రభుత్వము కేటాయించిందని 30 కేజీల బస్తా ధర 2790 రూపాయలు కాగా 40% సబ్సిడీ పోను 1674 రూపాయలు చెల్లించాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకొని రిజిస్టర్ చేసుకోవాలని తర్వాత ప్రభుత్వము నిర్ణయించిన తేదీ మేరకు విత్తన వేరుశనకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం..

రైతు సేవా కేంద్రం తలుపులు పగులగొట్టిన వైనం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని వెలిచలమల గ్రామ పంచాయతీ రైతు సేవా కేంద్రం వద్ద మంగళవారం అర్ధరాత్రి మందుబాబులు వీరంగం సృష్టించారు. సేవా కేంద్రం తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. కార్యాలయంలో మద్యం సేవించి బాటిళ్లను అక్కడే పగులగొట్టారు.కార్యాలయ గిడ్డంగిలో వున్న సబ్సిడీ విత్తన వేరుశనగ బస్తాలను దొంగలించే ప్రయత్నం చేశారు. వేసిన తాళం వేసినట్లు ఉండగానే తలుపులు తోసి దుండగులు కార్యాలయంలోకి ప్రవేశించారని పంచాయతీ అధికారులు పేర్కొన్నారు. కార్యాలయానికి నాసిరకం తలుపులు,గొళ్ళాలు అమర్చడంతో తలుపులు సులువుగా తెరుచుకున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇది మినహా ఎటువంటి ఆస్తి నష్టం జరగలేదని,భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జరిగిన ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని అధికారులు తెలిపారు.

రేపటి నుండి సబ్సిడీ విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్లు

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో 40 శాతం సబ్సిడీ ద్వారా వేరుశనగ కాయలు కావలసిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో గురువారం నుండి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ ఏడాది ఖరీఫ్ 2025 సీజన్‌కు మండలానికి 2561 క్వింటాళ్ల విత్తన వేరుశనగను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. కె-6, టిసిజియస్ -1694 రకం విత్తన వేరుశనగ 30 కేజీల బస్తా పూర్తి ధర 2790 రూపాయలు కాగా,40 శాతం సబ్సిడీ పోను రైతు వాటాగా 1674 రూపాయలు,కదిరి లేపాక్షి రకం 30 కేజీల బస్తా పూర్తి ధర 2460 రూపాయలు కాగా, సబ్సిడీ పోనూ రైతు వాటా క్రింద రూ.1476లు చెల్లించాలన్నారు. అర ఎకరం వరకు 30 కేజీల వేరుశనగ బస్తా, అర ఎకరం నుంచి ఎకరం వరకు 2 బస్తాలు,ఒక ఎకరం నుంచి ఆ పైన భూమి ఉన్న రైతులకు గరిష్టంగా 3 బస్తాలు పంపిణీ చేయబడునని,మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

4న వెన్నుపోటు దినం..కదం తొక్కుదాం

వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పిలుపు

విశాలాంధ్ర-గోరంట్ల: పెనుకొండ నియోజకవర్గంలో జూన్ 4వ తేదీన వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరగనున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమ పోస్టర్‌ను పార్టీశ్రేణులతో కలిసి పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ గోరంట్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ప్రజల మద్దతుతో జరిగే ఈ నిరసన ర్యాలీను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ... 365 రోజుల్లో ఒక్కహామీ నెరవేర్చని ప్రభుత్వం అని ఆరోపించారు,2024 జూన్ 4న అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 'సూపర్‌సిక్స్' తో పాటు మరో 143 హామీలు ఇచ్చిన చంద్రబాబు, ఏడాది గడిచినా ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు,అధికారంలోకి వచ్చాక వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు గల్లంతవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు, ప్రభుత్వం శాశ్వతం కాదని..ప్రజల తీర్పే శాశ్వతం అవుతుందన్నారు. వెన్నుపోటు దినం - ప్రజా గళానికి వేదిక,జూన్ 4న జరగనున్న 'వెన్నుపోటు దినం' కేవలం నిరసన కార్యక్రమం కాదని, అది హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజల గళం,' అని పేర్కొన్నారు. హామీల అమలుపై కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి లక్ష్యంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి పెనుకొండ నియోజకవర్గం, వివిధ మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా కదిలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర్,జిల్లా ప్రచార కార్యదర్శి రఘురామిరెడ్డి,చరణ్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి, పోతుల రామకృష్ణ రెడ్డి, జడ్పీటిసి పాలే జయ రామ్ నాయక్, సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి,వార్డు సభ్యులు సుబహాన్,సాయి కృష్ణ, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, నాగరాజు,లక్ష్మీ నారాయణ యాదవ్,తో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 4, జూన్ 2025

కిషోర్ బాలికల సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : గుత్తి ప్రాజెక్ట్ సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు గుంటకల్ బెంచ్ కొట్టాల వీధి అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసంలో భాగంగా కౌమారదశలో నాయకత్వం సాధికార కథ ప్రాముఖ్యత ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. పుష్పవతి ఆధ్వర్యంలో కిషోర్ బాలికలను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి రమాదేవి మాట్లాడుతూ వేసవి సెలవుల దృశ్య దశలవారీగా అవగాహన సదస్సులు నిర్వహించుచున్నట్లు చెప్పారు. మే రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిషోర్ బాలికలు వేసవి సెలవుల్లో నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలపై కిషోర్ బాలికల నాయకత్వం గ్రూప్ కమిటీలు కిషోర్ బాలికల దశ నుంచే మంచి నాయకత్వం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వివరించారు. కార్యక్రమంలో గుంటకల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.పుష్ప, జిల్లా బాలల పరిరక్షణ సమితి రమాదేవి అంగన్వాడి వర్కర్ సుంకమ్మ కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

శింగనమలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్

ఎంఎవో అన్వేష్ కుమార్

విశాలాంధ్ర-శింగనమల: వ్యవసాయంలో సాగు విధానంలో నూతన పద్ధతులు మెలుకవలు వల్ల ఉపయోగాలు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పంటల సాగు విధానంలో నూతన పద్ధతులు, మెళకువలు మరియు ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ పథకాలు, నూతన సాంకేతికతను తెలియచేసి, పాటించేలా చేయడం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారిణి యు. ఉమా మహేశ్వరమ్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లీశ్వరి వరి సాగులో మెళకువలు, వరి రకాలు, కాలిబాటలు, కలుపు మందులు పిచికారి, భూసార పరీక్షలు వాటి ఉపయోగాలు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పీఎం కిసాన్ గురించి తెలియచేశారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి యు. ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు వేరుశెనగ విత్తన పంపిణీ, ఎరువులు సరఫరా,రైతు విశిష్ట సంఖ్య నమోదు, భూసార పరీక్షలు ఖరీఫ్ పంటలు సాగు వివరాలు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ద్వారా రైతులు నూతన సాంకేతికతను పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే విధంగా రైతులకు సూచించారు. వేరుశెనగలో ట్రికోడెర్మా జీవన ఎరువుతో విత్తనశుద్ధి, వాటి ఉపయోగాలు తెగుళు ,,పురుగులు నష్టం ,వాటిని ఎలా నివారించాలనే అంశాలను రైతులకు తెలియచేశారు. పాడి పశువుల పెంపకం వ్యాధులు నివారణా గురించి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ రైతులకు వికే ఎస్ఏ గురించి వాటి ప్రత్యేకతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కే.భార్గవి ప్రిన్సిపల్ సైంటిస్టు రెడ్డిపల్లి,డాక్టర్ జి.రాజన్న సీనియర్ సైంటిస్ ఏ ఆర్ ఎస్ రేకులకుంట, డాక్టర్ జి. శశికళ ఎస్ఎంఎస్ (సిపి) రెడ్డిపల్లి, డాక్టర్. రఘుకిరణ్ సైంటిస్టు ఎల్ఆర్ఎస్ సిద్ధారాంపురం, మండల వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూడేరులో తాగునీటి బోరు వేయించిన పయ్యావుల బ్రదర్స్

విశాలాంధ్ర-కూడేరు : మండల కేంద్రంలోని కూడేరు గ్రామపంచాయతీ బోర్లలో నీరు లేక కూడేరు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనచుండగా, గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ ఆధ్వర్యంలో నాలుగు ట్యాంకర్ల నందు మంచినీటిని ఏర్పాటు చేస్తుండగా, ప్రజలకు అరకొర గానే నీరు లభించడంతో మహిళలు తాగునీరు కోసంఖాళీ బిందెలతో సోమవారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ నీటి సమస్యపై గ్రామ సర్పంచ్ మీ నుగ లలితమ్మ, భర్త చిన్న ఈశ్వరయ్య తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కూడేరు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించిప్రత్యేక చొరవ తీసుకున్నారు. వెంటనే సోమవారం రాత్రి కుడికాలువ కింద గ్రామ సర్పంచు మరో బోరు వేయించారు. పుష్కలంగా తాగునీరు బోరులో వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులుతో పాటు గ్రామ సర్పంచ్ లలితమ్మ తెలియజేశారు.పయ్యావుల శ్రీనివాసులు, ఆర్థిక మంత్రి కేశవ్ ఆదేశాల మేరకు తక్షణం గ్రామస్తుల తాగునీరు అవసరాలు తీర్చాలని ముమ్మర ప్రయత్నాలు చేసామన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి సూచనల మేరకు వెంటనే ఈ బోరు నీళ్లను గ్రామపంచాయతీ పైపులైనుకు కనెక్షన్ చేసి తాగునీరు ప్రజలకు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బాటా వెంకటేష్, బొమ్మయ్య, జయ ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపిటిసి భాస్కర్ గౌడ్,శ్రీధర్ నాయుడు, అంకె ఎర్రిస్వామి, గొల్ల వెంకటేష్ యాదవ్, ముని, కలందర్, నారాయణస్వామి స్థానిక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతిపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

విశాలాంధ్ర-యాడికి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పి హెచ్ ఎన్ గా పనిచేసి పెద్దవడుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు సి హెచ్ ఓ గా పదోన్నతి పై వెళ్లిన పి వెంకటలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూల హారాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పరమేశ్వర్, సాయి సుమంత్ రెడ్డి , సి హెచ్ ఓ జూ వేదా, ఆప్తాలమిక్ అధికారి మధుసూదన్ రాజు తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఎల్ డి కంప్యూటర్లు సరితా దేవి ఏఎన్ఎంలు ఎం.ఎల్.హెచ్.పిలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రిటైల్ పోస్టు మాస్టర్ ఫ్యామిలీ ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మంగళవారం బీసు శ్యాంప్రసాద్ రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ భార్య సుగుణమ్మ, కుమారుడు బిసు జాషువా, కోడలు జయప్రద, మనవళ్లు శ్యామ్ రిచ్, శ్యామ్ రిక్కీ ఆగాపే ఆశ్రమంలో కుటుంబముతో కలిసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, సన్నిహితులు, స్నేహితుడు మహేంద్ర కుటుంబం పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాకులు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన ఎంపీడీఓను కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కణేకల్లు : కణేకల మండలంలో ఎంపీడీవో ఆఫీస్ నందు నూతన ఎంపీడీను కలిసిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు. వైయస్సార్ పార్టీ నాయకులు ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నేతలు ఆయనకు పూలహారం వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయసింహ రెడ్డి అందరితో కలిసి మాట్లాడుతూ, మండల నాయకులతో పాటు ప్రజలతో కూడా సమన్వయం కొనసాగిస్తూ పారదర్శక పాలనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, గెనిగిరి నాగిరెడ్డి, మారంపల్లి మారన్న, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైయస్ ఎంపీపీ లీలావతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తలారా కదలిరండి

విశాలాంధ్ర-కణేకల్లు: రాయదుర్గం నియోజక వర్గానికి భార్య సంఖ్యలో వైయస్ఆర్ పార్టీ కార్యకర్తలు అందరూ తరలి రండి అని జిల్లా కోశాధికారి నాగిరెడ్డి పిలుపునిచ్చారు. కనేకల్ మండల పరిధిలోని గెనిగేర గ్రామంలో సోమవారం వైయస్సార్ పార్టీ నాయకులు నాగిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైసిపి నాయకుల వెన్నుపోటు దినంగా కనేకల్ మండలంలో వైసిపి నాయకులు కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జూన్ 4న బుధవారం రోజున నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి కార్యకర్త నాగిరెడ్డి కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. అందుకే జూన్ 4వ బుధవారం రోజున నిర్వహించనున్న 'వెన్నుపోటు దినంకు భారీ సంఖ్యలో అందరూ కలిసి విజయవంతం చేయాలని వైఎస్సార్ పార్టీ జిల్లా కోశాధికారి నాగిరెడ్డి పార్టీ నాయకులను, కార్యకర్తలకు అందరికీ పిలుపునిచ్చారు.

యోగాతో ఒత్తిడి దూరం

డీఎం అండ్ హెచ్ఓ డా. ఈ.బి.దేవి

విశాలాంధ్ర-అనంతపురం: యోగాసనాలు వేయడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి తెలిపారు. మంగళవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ వద్ద యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ... నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద,ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 700 మంది యోగ అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు ఫిరోజ్, నరసింహారావు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిపిఓ ఆర్ ఓపి. గురుస్వామి శెట్టి, డిసిఓ అరుణకుమారి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వివేకానంద యోగ కేంద్రం అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. రామ్ కుమార్, డా.లాల్యానాయక్, డా.భాస్కర్, వివేకానంద ఆర్ట్స్ కాలేజీ యోగ కేంద్రం యోగ మాస్టర్ వై.ఆంజనేయులు, యోగా గురువులు కృష్ణవేణి, గురురాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

4న వెన్నుపోటు దినం..

విశాలాంధ్ర-నార్పల : రేపటి ఉదయం 9:30 గంటలకు వాల్మీకి గుడి వద్ద నుంచి ప్రారంభమైమెయిన్ రోడ్ సర్కిల్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగుతుందని గువ్వలశ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందివ్వనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సాకే శైలజనాథ్ పాల్గొంటారు. కావున, ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మనవి. నార్పల మండలం కేంద్రంలో బుధవారం ఉదయం 9:30 గంటలకు అందరూ వాల్మీకి గుడి వద్దకు చేరుకోవాలని తెలిపారు.

వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ ..

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న వృద్ధులు, వికలాంగులకు ఈనెల 5 లోగా బియ్యం ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం కనేకల్ లో రేషన్ షాప్ నుండి డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్ వృద్ధురాలు ఇంటికి వెళ్లి బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల రేషన్ డీలర్లు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వృద్ధులు, వికలాంగులు రేషన్ కోసం దుకాణాలకు రప్పించుకోవద్దని, వారికి ఇంటి వద్దకే పంపిణీ చేయాలన్నారు. మిగిలిన కార్డుదారులకు ఈనెల 15 వరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. స్టోర్ డీలర్ కిషోర్. తాహసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్మ చెట్లు నరికివేత ..

డ్రిప్ పైపులకు నిప్పు

విశాలాంధ్ర, యాడికి మండల పరిధిలోని కత్తిమానుపల్లె గ్రామానికి చెందిన రైతు శివరామిరెడ్డి పొలంలో గుర్తు తెలియని దుండగులు మంగళవారం నిమ్మ చెట్లు నరికి డ్రిప్ పైపులు తగలబెట్టారని బాధిత రైతు శివరామిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమణయ్య తెలిపారు. సదరు రైతు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-తాడిపత్రి: అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తాసిల్దార్ రజక్ వలి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన వారు మాట్లాడుతూ కడప రోడ్డులోని గన్నేవారిపల్లి కాలనీ, దుర్గమ్మ గుడి వద్ద ఒక ఇంట్లో ఆళ్లగడ్డకి చెందిన చక్రపాణి ఒక రూమ్ బాడుగకు తీసుకొని నజీర్ అనే వ్యక్తిని అక్కడ వుంచి, గంగాధర్ వేణుగోపాల్ ద్వారా పిడిఎస్ రైస్‌ని ప్రజల వద్ద నుంచి సేకరించిన 200 ప్లాస్టిక్ బ్యాగ్‌ల బియ్యాన్ని తాసిల్దార్ రజాక్ వలి సిఎస్డిటి మారుతీ ప్రసాద్ రెడ్డితో కలసి దాడిచేసి సీజ్ చేశామన్నారు. గుంతకల్ స్టాక్ పాయింట్‌కు తరలించి సిఎస్డిటి మారుతి ప్రసాద్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై మేము కేసు నమోదు చేశారు.

కణేకల్ ఎంపీడీఓగా విజయసింహారెడ్డి

విశాలాంధ్ర-కణేకల్లు : మండలానికి నూతన ఎంపీడీఓగా విజయసింహా రెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను బీజేపీ కణేకల్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. పూలహారం వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, మండల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం లో పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు.

గాయపడిన వైకాపా కార్యకర్తను పరామర్శించిన నాయకులు

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని బోయరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా మండల జాయింట్ సెక్రెటరీ మారుతి కుమార్ టీడీపీ, వైకాపా కార్యకర్తల ఘర్షణలో గాయపడి అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మారుతి కుమార్ ను మంగళవారం యాడికి వైకాపా మండల కన్వీనర్, తూట్రాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సంజీవ రాయుడు, రాయల చెరువు వైకాపా సమన్వయ కర్త తలారి నాగేష్, చందన సీనియర్ వైకాపా నాయకుడు వెంకటరామిరెడ్డి పరామర్శించారు. అధైర్యపడొద్దు అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు.

శింగనమల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్‌గా కవిత

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన ప్రిన్సిపల్‌గా జి.కవిత బాధ్యతలు స్వీకరించారు, అనంతపురంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీపై శింగనమల ప్రభుత్వ జూ.కళాశాలకు వచ్చినట్లు తెలిపారు, అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి ధ్యేయంగా విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువులలో కూడా ముందుండే ఈ విధంగా తీర్చిదిద్దుతామన్నారు.

గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలి..

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : గ్రామ పంచాయతీలను చెత్తను సేకరించి సంపద తయారీతో పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలని అనంతపురం డీపీఓ నాగరాజు నాయుడు అన్నారు. మంగళవారం శ్రీధరఘట్ట, ఉంతకల్లు, దర్గా హొన్నూరు తదితర గ్రామాలలో సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచి చెత్తను సేకరించి సంపద తయారు చేయాలని ఎరువును విక్రయించి పంచాయతీల ఆదాయం పెంచాలన్నారు. గ్రామాల్లో పర్యటించి గ్రీన్ అంబాసిడర్లు చెత్త సేకరణ వస్తున్నారా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దాస్, సర్పంచ్ ముక్కన్నా, శకుంతలమ్మ, పాల్గొన్నారు.

వృద్ధులకు రేషన్ ఇంటి వద్దకే..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న వృద్ధులు, వికలాంగులకు ఈనెల 5 లోగా బియ్యం ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని తహసీల్దార్ మునివేలు తెలిపారు. మంగళవారం బొమ్మనహాళ్‌లో రేషన్ షాప్ నుండి బియ్యం ఇంటింటికి తీసుకెళ్లి బియ్యం పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులను రేషన్ కోసం దుకాణాలకు రప్పించుకోవద్దని, ఈనెల 15 వరకు సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. స్టోర్ డీలర్ తిప్పేస్వామి రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ కిట్ల పంపిణీ..

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్దవడుగూరు మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనసేన పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలు ఎంతో కష్టపడి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, కష్టపడినవ ఒక్క కార్యకర్త అసంతృప్తితో ఉండవద్దని ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తింపు ఇస్తుందని తెలియజేశారు. భవిష్యత్తు కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం జనసేనపార్టీ క్రియాశీల సభ్యత్వ కిట్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూద్ వలి, కిరణ్ కుమార్, దాదా వలి, రమేష్ పాల్గొన్నారు.

కెసిఎల్- 2 మ్యాచ్‌లో ఆర్డీటీ జట్టు విజయం...

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని కనేకల్ క్రాసింగ్ దగ్గర స్వర్గీయ నందమూరి తారకరామారావు" జ్ఞాపకార్థంగా కాలవ ఫౌండేషన్"ద్వారా నిర్వచించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ ఎఫ్ సి ఎ ఆర్డిటి మ్యాచ్‌లో కణేకల్ ఎఫ్ సిసి టీంపై కణేకల్ ఆర్డిటి ఘన విజయం సాధించింది. ఇందులో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ మరియు ఎమ్మెల్యే అల్లుడు అనిల్ విన్నర్స్ టీంకు ట్రోఫీతో పాటు 30 వేల రూపాయలు రన్నర్స్ టీంకు 15000 రూపాయలు ట్రోఫీని, బెస్ట్ బ్యాట్స్‌మెన్ బెస్ట్ ఫీల్డర్‌ని అందజేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢారాలు

గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి

విశాలాంధ్ర-ధర్మవరం : గ్రంథాలయాలు విజ్ఞాన బాంధారాలని, గ్రంథాలయాలు నిరుద్యోగులకు, అదేవిధంగా విద్యార్థులకు నైపుణ్యమును పెంచేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి ఈ సందర్భంగాపట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలుగు, ఆంగ్లము, యోగ, తెలుగు వ్యాకరణం, ఆంగ్ల గ్రామర్, తెలుగు పద్యాల పై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ యోగ, ఆటల మంచి మెలకువలను తెలుసుకోవాలని తెలియజేశారు. చదువుట, రాయుట,ఇంగ్లీష్ గ్రామర్, విషయాలను విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. వివిధ పోటీ పరీక్షలకు చిన్నతనం నుండే అభ్యసించాలని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తుకు బంగారు బాట అవుతుందని తెలిపారు. శిక్షణ తరగతులలో నాట్యాలు, వివిధ ఆటలు వల్ల చక్కటి ఆరోగ్యము, శరీర దృఢత్వం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. తదుపరి యోగ వ్యాయామం కూడా చేయించడం జరిగిందన్నారు.

ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయి అంతేకాకుండా మా గ్రంథాలయంలో ఉచిత సభ్యత్వములు కూడా నిర్వహిస్తున్నామని కేవలం ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చినచో, రుసుమును దాతల ద్వారా సేకరించడం జరుగుతుందని ఇటువంటి అవకాశాన్ని కూడా పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లోనే రేషన్ పంపిణీ

విశాలాంధ్ర-గుంతకల్లు: రేషన్ షాపులోనే రేషన్ పంపిణీ చేయాలని గుంతకల్ తాసిల్దార్ రమాదేవి తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ ఒకటో తారీకు నుంచి షాపులో నుంచి రేషన్ పంపిణీ చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రతినెల ఒకటో తారీకు నుండి 15వ తారీఖు వరకు రేషన్ పంపిణీ జరుగుతుందని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరల నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ పంపిణీ జరుగుతుందని అన్నారు. మండల వ్యాప్తంగా 109 రేషన్ షాపులు ఉండగా 47,5 23 రేషన్ కార్డులు 1.45 లక్షల లబ్ధిదారులు ఉన్నారని వీరిలో 3222 మంది వృద్ధులు వికలాంగులు అనారోగ్యంతో మంచం పట్టిన వాళ్లు ఉన్నారన్నారు, వారికి మాత్రం ఇంటి వద్దకే రేషన్ పంపిణీ జరుగుతుందని మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటలలోపు రేషన్ డీలర్ ఇంటి దగ్గరికి వచ్చి రేషన్ అందజేస్తారని అన్నారు ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామి, సిఎస్ డిటి సుబ్బలక్ష్మి, వీఆర్వోలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బైకును ఢీకొట్టి జింక మృతి

- వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గుంతకల్లు: గుంతకల్లు పట్టణంలోని భీమ రెడ్డి కాలనీలో నివసిస్తున్న దేవేంద్ర కుమారుడు ప్రసన్న (22)సంవత్సరాలు యువకుడు అనంతపురంలోని కియా కార్ షోరూంలో ఉద్యోగం నిర్వహిస్తూ ఉండేవాడు మంగళవారం అనంతపురం నుండి గుంతకల్లుకు బైక్ పై వస్తుండగా జింక బైకుకి ఢీకొట్టి నందున అక్కడికక్కడే జింక మృతి చెందింది. యువకుడు ప్రసన్నకు తలకు తీవ్ర గాయం కాగా స్థానికులు 108 సహాయంతో మెరుగైన చికిత్స కోసం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్రంగా గాయం కావడంవల్ల మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.